# 5

# పాపియైన రాజు, దృఢమైన దేవుడు

## యూదా రాజైన అబీయాము (అబీయా)

## (1 రాజులు 15:1-8)

దక్షిణ రాజ్యమైన యూదాకు అబీయాము (లేక అబీయా) రెండవ రాజు.[1] తొందరగా చదివే పద్ధతిపై ఆధారపడి, ఇతడు రాజులలో ఒక మంచి రాజు అనే ఆలోచనకు ఒకడు రావచ్చును. ఇశ్రాయేలు మొదటి రాజైన యరొబాము మరియు అబీయాము మధ్య యుద్ధాన్ని రెండవ దినవృత్తాంతముల గ్రంథము వివరిస్తుంది. అబీయాము మధ్య యుద్ధాన్ని రెండవ దినవృత్తాంతముల గ్రంథము వివరిస్తుంది. అబీయాము 4,00,000 మంది సైన్యాన్ని యుద్ధానికి తరలించాడు, అయితే యరొబాము 8,00,000 మందితో వచ్చాడు, అబీయాము ఒక పర్వతముపై నిలబడి, దేవుడు దావీదుకు రాజకత్వము ఇచ్చినందున, రెహబాముకు విరోధంగా తిరుగుబాటు చేసిన ఇశ్రాయేలు ప్రజలు, దేవునికి విరోధంగా తిరిగినవారని ప్రకటించాడు. తరువాత అతడు యూదాలో చేయు ఆరాధన మాత్రమే దేవుడు అంగీకరించిన ఆరాధన అని స్పష్టంగా చెప్పాడు (2 దినవృత్తాంతములు 13:4–11). అతడు, "ఆలోచించుడి, దేవుడే మాకు తోడై మాకు అధిపతిగానున్నాడు; మీ మీద ఆర్భాటము చేయుటకై బూరలు పట్టుకొని ఊదునట్టి ఆయన యాజకులు మా పక్షమున ఉన్నారు; ఇశ్రాయేలువారలా, మీ పితరుల దేవుడైన యెహోవాతో యుద్ధము చేయకుడి, చేసినను మీరు జయమొందరు" (2 దినవృత్తాంతములు 13:12)

అబీయాము సైన్యము సంఖ్యలో తక్కువ 2కు 1 ఉంది, ఇంకా "యరొబాము వారి వెనుకటి భాగమందు మాటుగాండ్రను కొందరిని ఉంచి, సైన్యము యూదావారికి ముందును మాటగాండ్రు వారికి వెనుకను ఉండునట్లు చేసెను" (2 దినవృత్తాంతములు 13:13). యూదా సైన్యము ఎలా తప్పించుకొంటుంది? బైబిలు ఇలా చెబుతుంది:

> అప్పుడు యూదావారు ఆర్భటించిరి, యూదావారు ఆర్భటించినప్పుడు యరొబామును ఇశ్రాయేలువారందరును అబీయా యెదుటను యూదా వారి యెదుటను నిలువలేకుండునట్లు దేవుడు వారిని మొత్తినందున ఇశ్రాయేలువారు యూదా వారి యెదట నుండి పారిపోయిరి. దేవుడు వారిని యూదా వారి చేతికి అప్పగించినందున అబీయామును అతని జనులను వారిని ఘోరముగా సంహరించిరి. ఇశ్రాయేలువారిలో ఐదు లక్షల మంది పరాక్రమశాలులు హతులైరి. ఈ ప్రకారము ఇశ్రాయేలువారు ఆ కాలమందు తగ్గింపబడిరి గాని యూదా వారు తమ పితరుల దేవుడైన యెహోవాను ఆశ్రయించి హేతువుచేత జయమొందిరి (2 దినవృత్తాంతములు 13:15–18).

ఆబీయాము దావీదు సింహాసనములను గూర్చిన దేవుని ఆజ్ఞను గౌరవించాడు మరియు విడుదల కొరకు దేవుని యందు నమ్మికయుంచుటవలన, దేవుడతనికి విజయాన్నిచ్చాడు.

అయినప్పటికి, మొదటి రాజులు గ్రంథకర్త అబీయామును గూర్చి అనుకూలంగా లేదు.

అతడు క్రింది విధముగా అబీయాము పరిపాలనను వివరించాడు:

> నెబాతు కుమారుడును రాజునైన యరొబాము ఏలుబడిలో పదునెనిమిదవ సంవత్సరమున అబీయాము యూదావారిని ఏలనారంభించెను. అతడు మూడు సంవత్సరములు యెరూషలేమునందు రాజుగా ఉండెను; అతని తల్లి పేరు మయకా; ఆమె అబీషాలోము[2] కుమార్తె. అతడు తన తండ్రి పూర్వము అనుసరించిన పాపమార్గము లన్నిటిలో నడిచెను; తన పితరుడైన దావీదు హృదయము తన దేవుడైన యెహోవా యెడల యథార్థముగా ఉన్నట్లు అతని హృదయము యథార్థముగా ఉండలేదు. దావీదు హిత్తీయుడైన ఊరియా సంగతియందు తప్ప తన జీవిత దినములన్నియు యెహోవా దృష్టికి యథార్థముగా నడుచుకొనుచు, యెహోవా అతనికిచ్చిన ఆజ్ఞలలో దేని విషయమందును తప్పిపోకుండెను. గనుక దావీదు నిమిత్తము అతని తరువాత అతని కుమారుని నిలుపుటకును, యెరూషలేమును స్థిరపరచుటకును, అతని దేవుడైన యెహోవా యెరూషలేమునందు దావీదునకు దీపముగా అతని ఉండనిచ్చెను. రెహబాము బ్రదికిన దినములన్నియు అతనికిని యరొబామునకును యుద్ధము జరుగుచుండెను.
>
> అబీయాము చేసిన ఇతర కార్యములను గూర్చియు, అతడు చేసిన వాటన్నిటిని గూర్చియు యూదా రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది. అబీయామునకును యరొబామునకును యుద్ధము కలిగియుండెను. అబీయాము తన పితరులతోకూడ నిద్రించగా వారు దావీదు పురమందు అతనిని సమాధి చేసిరి; అతని కుమారుడైన ఆసా అతనికి మారుగా రాజాయెను (1 రాజులు 15:1–8).

"తన తండ్రి అనుసరించిన పాపమార్గములన్నిటిలో నడిచెను," అను వాక్యము రెహబామునందు యూదా పాపములను సూచించుచున్నది:

> యూదావారు యెహోవా దృష్టికి కీడు చేసి తమ పితరులు చేసినదానంతటిని మించునట్లుగా పాపము చేయుచు ఆయనకు రోషము పుట్టించిరి. ఎట్లనగా వారును ఎత్తైన ప్రతి పర్వతము మీదను పచ్చని ప్రతి వృక్షము క్రిందను బలిపీఠములను కట్టి, విగ్రహములను నిలిపి, దేవతాస్తంభములను ఉంచిరి. మరియు పురుషగాములు సహా దేశమందుండిరి. ఇశ్రాయేలీయులు యెదుట నిలువకుండ యెహోవా వెళ్ళగొట్టిన జనులు చేయు హేయ క్రియల ప్రకారముగా యూదావారును చేయుచు వచ్చిరి (1 రాజులు 14:22–24).

దేవుని యందలి అబీయాము విశ్వాసము తన ప్రజలు అభ్యసిస్తున్న విగ్రహారాధన నుండి వారిని పునరుద్ధరించలేదనునది స్పష్టము. అతడు కపటి: అతడు దేవుని యందు నమ్మికయుంచుచున్నట్లు చెబుతూ, దేవుని చట్టాన్ని తిరస్కరించిన తన జాతిపట్ల తన కన్ను త్రిప్పుకొని గ్రుడ్డి తనాన్ని పాటించాడు. యరొబాముతో యుద్ధ సమయములో అతను మాట్లాడిన మాటలకు బదులు, అతడు పాపాత్ముడైన రాజు![3]

"తమ పితరులందరికంటే, అధికంగా దేవుడు అసూయచెందునట్లు ఆయనకు కోపము పుట్టించిన రాజు మరియు ప్రజల పట్ల దేవుడేమి చేయాలని" మనమెదురు చూస్తాము? మనమేమనుకుంటామంటే, దేవుడు పరిశుద్ధుడు, న్యాయవంతుడు కాబట్టి, వారిని నాశనం చేస్తాడని అనుకొంటాము!

అయినప్పటికి, ఆ సందర్భములో దేవుడు యూదాను నాశనం చేయలేదు, లేక అబీయాము నుండిగాని, అతని కుమారుని నుండిగాని రాచరికమును తీసివేయలేదు. ఎందుకని? యూదాలో గాని, అబీయాములో గాని ఆయన ఏ మంచిని చూచినందువలన

కాదు; దావీదు కొరకు; ఎందుకంటే, దావీదు యెహోవా దృష్టికి అనుకూలమైన దానిని జరిగించాడు కాబట్టి (1 రాజులు 15:4, 5ఎ); యెరూషలేమును స్థిరపరచుటకు మరియు యెరూషలేములో దావీదు కొక దీపముండునట్లు అతని తరువాత అతని కుమారుని లేపి రాజ్యమును స్థిరపరచుటకు దేవుడు కృపజూపించాడు. దావీదు నిమిత్తము దేవుడు, యూదా రాజ్యమును నాశనము చేయలేదు!

ఆ సందర్భములో దావీదుకు సంబంధించిన రెండు వాస్తవాలు యూదాను రక్షించినవి:

1. *దావీదు నీతి ప్రవర్తన* (తన క్రమములో వచ్చిన రాజులకు వ్యతిరేకముగా). "యెహోవా దృష్టికి ఏది నీతియుక్తమైనదో దావీదు దానిని చేశాడు," "హిత్తీయుడైన ఊరియా విషయములో తప్ప" (1 రాజులు 15:5) మంచి కొరకైన దావీదు ప్రభావము, అతని మరణం తరువాత దీర్ఘకాలము సజీవంగా ఉంది. అయితే, మన ప్రభావం మన సంవత్సరములు తరువాత కొనసాగుతుంది. హేబెలు మరణించినప్పటికి, ఇంకా మాట్లాడుచున్నాడు (హెబ్రీయులకు 11:4), మనం మరణించిన తరువాత, మన ప్రభావం ద్వారా, మనమింకా సజీవంగా మాట్లాడవచ్చును.

2. *దేవుడు తాను దావీదును కాపాడుటకు నిర్ణయించుకొన్నందుకు, దావీదుతో వాగ్దానాలు చేశాడు* (2 సమూయేలు 7:8–17). తన ప్రజలెంత అవిశ్వాసులైనప్పటికి, ఆయన తన వాగ్దానములు, ఉద్దేశముల పట్ల అంత విశ్వాసము గలవాడై దావీదు సంతతిని కాపాడుట ద్వారా అతని సింహాసనాన్ని స్థిరపరచుటకు, చివరకు మెస్సీయాను దావీదు సంతతి నుండి రప్పించుటకు దేవుడు ఉద్దేశించాడు. జేమ్స్ బర్టన్ కాఫ్‌మాన్ ఇలా చెప్పాడు:

> యరొబాము లాగా అబీయాము యొక్క అదే దుష్టత్వము, యరొబాము పొందిన అదే శిక్షకు ఆగి ఉన్నది; అది తన కుటుంబము ఎప్పటికి నాశనము చేయబడుట; కానీ, దావీదు కొరకు, అతని కుమారుడైన ఆసా వంశము నిలబడునట్లు దేవుడు అనుమతించాడు.[4]

తన వాగ్దానమును కాపాడుటలో దేవుడు దృఢచిత్తము గలవాడని మనము ఆశ్చర్యపడనవసరం లేదు. క్రొత్తనిబంధన "దేవుడు నమ్మకస్థుడు" (1 కొరింథీయులకు 1:9; 10:13; చూడుము 2 కొరింథీయులకు 1:18; 2 థెస్సలొనీకయులకు 3:3) అని క్రొత్త నిబంధన మనకు చెబుతుంది. వాస్తవానికి, పౌలు "మనము నమ్మదగని వారమైనను ఆయన నమ్మదగినవాడుగా ఉండును; ఆయన తన స్వభావమునకు విరోధముగా ఏదియు చేయలేడు" (2 తిమోతి 2:13) అని వ్రాశాడు.

## మన కొరకు పాఠాలు

రాజైన అబీయాము రోజులలో – తను తన వాగ్దానముల పట్ల నమ్మకస్థుడనని తెలియజేసు కొనిన – దేవుని గూర్చి ఎరుగుట ఎంత ఆశ్చర్యకరము! దేవుడు ఎల్లప్పుడూ మనపట్ల నమ్మకముగా ఉండవచ్చును. మన కొరకు చేస్తానని ఆయన వాగ్దానము చేసిన ప్రతిదీ, ఆయన మనకొరకు చేస్తాడు.

అయినప్పటికి, దేవుని బెదిరింపులు వ్యర్థమైనవని మనము తలంచరాదు – తన

ఆజ్ఞలకు అవిధేయులైన వారికి, ఉపేక్షించేవారికి శిక్షా వాగ్దానం నెరవేర్చబడుతుంది! మనం సందేహించవచ్చు, మనం మార్పు చెందవచ్చు, ఒక రోజు మనం పాపం చేసి రెండవ రోజు విధేయత చూపవచ్చు; అయితే దేవునియందు "ఏ చంచలత్వమైనను గమనాగమనము వలన కలుగు ఏ చాయయైనను లేదు" (యాకోబు 1:17) దేవుడు నమ్మకస్థుడు!

---

సూచనలు

[1]అతడు సుమారు క్రీ.పూ. 913–910లో పరిపాలించాడు. [2]"అబీషాలోము" అను పేరు పాఠాంతరమున "అబ్షాలోము," తిరుగుబాటు దారుడైన దావీదు కుమారుని పేరు. మయకా, అబ్షాలోము కుమార్తె, రెహబాముకు ప్రియమైన భార్య (2 దినవృత్తాంతములు 11:20, 21), మరియు అబీయాము తల్లి పేరు "మకాయా, ఆమె గిబియా ఊరివాడైన ఊరియేలు కుమార్తె" (2 దినవృత్తాంతములు 13:2). "ఊరియేలు" అనునది "అబ్షాలోము"కు మరియొక పేరు. [3]అబీయాము వేషధారణ ఇశ్రాయేలు ప్రజలతో అతడు మాట్లాడిన అర్థ సత్యపు మాటలు, అబద్ధము, మరియు ఆజ్ఞానపు వచనాలతో బయలుపరచబడినవి. (Jason Hart, "Abijah: The Hypocritical King," in "Kings of Judah," *Truth for Today* [January 2005]: 7-8.) [4]James Burton and Thelma B. Coffman, *Commentary on First Kings* (Abilene, Tex.: ACU Press, 1993), 190.